ప్రభాత తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
27-01-2025
సోమవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 134 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి



...మిగతాది 2 లో

# సంక్షేమ పథకాలకు శ్రీకారం

## మార్చి 31 లోపు రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు

**జయభేరి, నారాయణపేట:**
ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు నూతన సంక్షేమ కార్యక్రమాలను కొడంగల్ శాసనసభ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి అంకితం చేశారు. జనవరి 26 న బ్యాంకులకు సెలవు రోజు అయినందున అర్ధరాత్రి తర్వాత రైతు భరోసా కింద రైతు ఖాతాల్లో ప్రతి ఎకరాకు 6 వేల చొప్పున డబ్బు జమవుతుందని చెప్పారు. నారాయణపేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంక్షేమ పథకాలను పలువురు ఎంపికైన లబ్దిదారులకు పత్రాలను అందించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో అర్హులైన చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రజా పాలన అంటే అధికార యంత్రాంగం ప్రజల దగ్గరకు వచ్చి ప్రజల చేత, ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల చేత విజ్ఞప్తులు తీసుకొని పరిష్కరించాలి. అందుకే అధికారులను గ్రామాలకు పంపించాం. ఈరోజు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,

నారాయణపేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంక్షేమ పథకాలను పలువురు ఎంపికైన లబ్దిదారులకు పత్రాలను అందించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. మార్చి 31 లోపు తెలంగాణలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ప్రతి సెగ్మెంట్ లో 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. ఇందుకు ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్, పేదవాడి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు సరిపోవు. పేదవారిని ఇంకా ఆదుకోవాలన్న ఆలోచనతోనే కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాం.

## రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావులకు వందనాలు..



2 లో


**జయభేరి, ఢిల్లీ :**
దేశ వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఢిల్లీ కర్తవ్యపథ్‌లో స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ థీమ్‌తో ఈ ఏడాది రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహిస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఉదయం పదిన్నరకు రిపబ్లిక్‌డే పరేడ్ విజయ్ చౌక్ నుంచి ప్రారంభమై.. కర్తవ్య పథ్ మీదుగా ఎర్ర కోటకు చేరుకుంటుంది. ఈ పరేడ్‌లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 16 శకటాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలు, సంస్థలకు చెందిన 15 శకటాలు పాల్గొంటాయి. కవాతు సందర్భంగా సుమారు 5 వేలమంది కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. మహాకుంభ్ ప్రాముఖ్యతను తెలియజేసే శకటం ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణ. ఇక త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈ సారి ప్రత్యేకత. నింగి, నేల, సముద్రంపై జరిగే యుద్ధ దృశ్యాలతో ఈ శకటాన్ని తీర్చిదిద్దారు. రిపబ్లిక్‌డే వేడుకల సందర్భంగా

## సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో శ్రమదోపిడీ



2 లో

**జయభేరి, సంగారెడ్డి :**
సంగారెడ్డిలో సీపీఎం మహాసభలు జరుగుతున్నాయి. ఈ సభలకు సీపీఎం కీలక నేతలు హాజరయ్యారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. లౌకికవాద శక్తులతో కలిసి బీజేపీ విధానాలపై పోరాడాలని పిలుపునిస్తున్నారు. అటు శ్రమ దోపిడీపై బృందాకారత్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో శ్రమ దోపిడీ జరుగుతోందని.. సీపీఎం అగ్ర నాయకురాలు బృందాకారత్ ఆరోపించారు. బీజేపీ మద్దతుతో ఇది జరుగుతోందని వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో 12 నుంచి 13 గంటలు పని చేయిస్తున్నారని అన్నారు. దీన్ని ఇండియా కూటమిలోని పార్టీలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అయితే కాంగ్రెస్




2 లో

## ట్రంప్ వద్దంటే డోంట్ వర్రీ

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జన్మతా: పౌరసత్వం తీసుకున్న నిర్ణయం ప్రవాస భారతీయుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అమెరికాలో శాశ్వతంగా స్థిరపడాలనుకుంటున్న వారి కలలపై నీళ్లు చల్లింది. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం కష్టమే అయినా దాంతో కొన్ని లాభాలు కూడా ఉన్నాయనే వాదన కూడా ఉంది. అమెరికాలో జన్మించే వారికి పుట్టుకతో లభించే పౌరసత్వ హక్కును రద్దు చేయాలన్న అమెరికా అధ్యక్షుడి తాజా నిర్ణయ ప్రవాస భారతీయుల్లో కలకలం రేపుతోంది.

## ఇందిరమ్మ ఇళ్లు అనగానే..
## వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకొస్తారు



2 లో

## హుస్సేన్ సాగర్ లో భారీ అగ్నిప్రమాదం



2 లో

**జయభేరి, హైదరాబాద్ :**
హుస్సేన్ సాగర్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బాణాసంచా పేలి రెండు బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో ఏడుగురు ఉన్నారు. వీరిలో ముగ్గురు గాయపడ్డారు. గవర్నర్, కేంద్రమంత్రి పాల్గొన్న కార్యక్రమంలో ఇలా అపశృతి చోటుచేసుకుంది. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. హుస్సేన్ సాగర్ లో బాణసంచా ఉన్న బోట్లలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బోట్లలో ప్రయాణికులు ఉన్నారు.

ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## సంక్షేమ పథకాలకు శ్రీకారం

పేదల ఇండ్లకు ఉచిత కరెంట్, వ్యవసాయనికి ఉచిత కరెంట్, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, రైతు రుణమాఫీ, ఏ కార్యక్రమమైనా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి అడుగుతున్నారు. అధికారులు వచ్చిందే మీ సమస్యలు తెలుసుకోవడానికి. కానీ కొందరు కావాలని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులకు పూర్తి వివరాలు ఇవ్వండి. వాటన్నింటినీ క్రోడీకరించి సంక్షేమ పథకాలు అమలు చేసే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. మార్చి 31 లోపు తెలంగాణలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ప్రతి సెగ్మెంట్ లో 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. ఇందుకు ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్, పేదవాడి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు సరిపోవు. పేదవారిని ఇంకా ఆదుకోవాలన్న ఆలోచనతోనే కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాం.
ఏటా 20 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా కింద ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. భూమి లేని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీనవర్గాలను ఆదుకోవడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం కింద ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. ఈ పథకం కింద దాదాపు 10 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. గత పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదు. అధికారులెవరూ గ్రామాల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. ప్రజా పాలనలో అధికారులను గ్రామాలకు పంపించి గ్రామసభలు పెట్టి వివరాలు సేకరించమన్నాం. ప్రతి ఆరు నెలలకు క్రమం తప్పకుండా అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. కొత్త సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో శ్రమదోపిడీ

ప్రభుత్వాలున్న తెలంగాణ, కర్ణాటకలో కూడా ఇలాగే జరగడం బాధాకరమన్నారు. ఇండియా కూటమి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్టాలను సరిగా అమలు చేయాలని బృందాకారత్ సూచించారు. ఇండియా కూటమి ప్రభుత్వాలు బీజేపీ పాలిత రాష్ట్రాలకు సరైన దారి చూపాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఎం తెలంగాణ నాలుగో మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన బృందాకారత్.. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో పెట్టుబడిదారుల ఆస్తులు 400 రెట్లు ఆస్తులు పెరిగాయని వ్యాఖ్యానించారు. కార్మికులు, రైతులు కలిసి పోరాటం చేస్తనే న్యాయం జరుగుతుందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులు కార్మిక చట్టాలకు విరుద్ధంగా ఉద్యోగులతో ఎక్కువ గంటలు పని చేపిస్తుంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నాయని విమర్శలు గుప్పించారు. సంగారెడ్డి జిల్లాలోనే నాలుగు వేలకు పైగా పరిశ్రమల్లో.. వేలాది మంది వలస కార్మికులు పనిచేస్తున్నారని బృందాకారత్ వివరించారు. వారికీ ఆ పరిశ్రమల యజమానులు కార్మిక చట్టాలకు లోబడి జీతాలు చెల్లించడంలేదని ఆరోపించారు. చాల మంది కార్మికులకు రూ.10,000 నుంచి రూ.12,000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలేదన్నారు. నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్నా.. జీతాలు మాత్రం పెంచడం లేదన్నారు. పేదలు, కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురు నిలబడి కొట్లాడుతున్నది ఎర్రజెండాలేనని స్పష్టం చేశారు కారత్. ఈ మహాసభ ఖర్చులు మొత్తం.. సంగారెడ్డి జిల్లాలోని కార్మికులు ఇస్తున్నారని.. వారికందరికి అభినందనలు తెలిపారు.

## మహానుభావులకు వందనాలు..

దేశ రాజధాని ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేశారు. ప్రధాన వేదిక సమీపంలో యాంటీడ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆర్మీ హెలికాప్టర్లు ఇప్పటికే గస్తీ నిర్వహిస్తున్నాయి. IAFకు చెందిన 40 యుద్ధ విమానాలు, తీరరక్షక దళంలోని 3 డోర్నియర్ విమానాలు ఆకాశంలో విన్యాసాలతో వైమానిక దళ పాటవాన్ని ప్రదర్శించనున్నాయి. DRDO అభివృద్ధి చేసిన.. 'ప్రళయ్' బాలిస్టిక్ క్షిపణిని తొలిసారి గణతంత్ర పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. 150 నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను.. ఈజీగా అత్యంత కచ్చితత్వంతో ఈ క్షిపణి ఛేజ్ చేయగలదు. మొబైల్ లాంచర్లతోనూ ఈ మిస్సైల్ ప్రయోగించొచ్చు. దేశ వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావులకు వందనాలంటూ మోదీ Xలో పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్యం, ఔన్నత్యం, ఐక్యత పునాదులపై మన ప్రస్థానం సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ ఆదర్శాలను పరిరక్షిస్తూ, శక్తివంతమైన, సమృద్ధ భారత నిర్మాణానికి ఈ సందర్భం ఉపయోగపడాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

**జాతీయ జెండాను ఆవిష్కరించనున్న రాష్ట్రపతి..**
గణతంత్ర దినోత్సవ వేడుకలు కర్తవ్య పథ్ వద్ద ఘనంగా జరుగుతాయి.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారు.

**రిపబ్లిక్ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు..**
ఈసారి రిపబ్లిక్ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న ఇండోనేసియా అధ్యక్షుడికి ఘన స్వాగతం లభించింది. ఇండోనేషియాకు చెందిన 352 మంది సభ్యుల మార్చింగ్, బ్యాండ్ బృందం తొలిసారి గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొంటోంది.

## భారీ అగ్నిప్రమాదం

అయితే వారంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.
నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'భరతమాతకు మహా హారతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత బాణసంచా పేల్చేందుకు తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్‌కు చెందిన రెండు బోట్లలో భారీగా బాణా సంచా సామాగ్రిని హుస్సేన్ సాగర్ మధ్యలోకి తీసుకెళ్లారు. టపాసులు పేలుస్తున్న సమయంలో నిప్పులు బాణాసంచా నిల్వ చేసిన బోట్లపై పడటంతో.. భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో బోట్లలో ఉన్నవారు నీటికి దూకారు. రెండు బోట్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో రెండు బోట్లలో ఏడుగురు ఉన్నారు. వీరిలో ముగ్గురు గాయపడ్డారు. నలుగురు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫైర్ ఫైటర్స్ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఏడేళ్లుగా భరతమాతకు హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.


## సకల శుభాల మౌని అమావాస్య..

- దారులన్నీ మహా కుంభమేళా వైపే..
- ఒకే రోజు 10కోట్ల మంది పుణ్యస్నానాలు..!

త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. మహా కుంభమేళా 2025.. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26వరకు కొనసాగుతోంది. విభుదు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. డే బై డే రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో వెరీ వెరీ స్పెషల్. ఎందుకంటే ఆ రోజు అద్వితీయమైన రోజు. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం.

# ఇందిరమ్మ ఇళ్లు అనగానే.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకొస్తారు

'ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకువస్తారు. 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఒక్క కొడంగల్‌లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగాం. కొడంగల్‌కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్ కు కడుపు మండి.. సీబీసీఐడీ విచారణ వేశారు. కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు. మార్చి 31 వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నాం.



జయభేరి, హైదరాబాద్ :
ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకొస్తారని.. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రవంచ గ్రామంలో పర్యటించిన రేవంత్.. 4 కొత్త పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా కొడంగల్‌కు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను చంద్రవంచ గ్రామంలో ప్రారంభిస్తున్నామని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు.. కొడంగల్ నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కష్టపడి తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే.. సోనియా గాంధీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేశారని చెప్పారు.

**సమయం ఇవ్వలేకపోతున్నా..**
'ముఖ్యమంత్రి అయ్యాక కొడంగల్‌కు ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్న. భూమికి, విత్తుకు ఎంత అనుబంధమో.. కాంగ్రెస్‌కు రైతులకు అంత అనుబంధం ఉంది. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు.. బకాయిలను రద్దు చేశారు. యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా రూ.72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారు. ఆనాటి ప్రభుత్వం వ్యవసాయం అంటే దండుగ కాదు.. పండుగ అని నిరూపించింది' అని సీఎం వ్యాఖ్యానించారు.

**రుణమాఫీ చేసి చూపించాం..**
'రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించాం. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తులను చేశాం. మొదటి విడత రైతు భరోసాలో భాగంగా దాదాపు 7 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి ఏడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తోపాటు.. 50 లక్షల పేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం' అని రేవంత్ వివరించారు.

**ఆడబిడ్డల కోసం..**
'తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. 120 కోట్ల ఆడబిడ్డలు 13 నెలలుగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం కోసం ఇప్పటి వరకు ఆర్టీసీకి రూ.4000 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. పేదలను ఇంకా ఆదుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో రైతు భరోసా సాయం 5000 రూపాయలు ఉంటే.. ఈ సారి ఎకరానికి ఏడాదికి 12 వేల రూపాయలకు పెంచాం. ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లను 70 లక్షల మందికి రైతు భరోసా కింద చెల్లిస్తాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**నా పాదయాత్రలో..**
'లక్షలాది రైతులను ఆదుకోవడం కోసం.. చంద్రవంచ గ్రామం నుంచి రైతు భరోసాను ప్రారంభిస్తున్నాం. నా పాదయాత్రలో అనేక మంది భూమి లేని పేదలు తమకు సాయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి ఏడాది 12 వేల రూపాయలను చెల్లిస్తాం. 10 లక్షల కుటుంబాలను ఈ కార్యక్రమం ద్వారా ఆదుకుంటాం. రాత్రి 12 గంటల తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు పడతాయి' అని రేవంత్ స్పష్టం చేశారు.

**వైఎస్సార్ గుర్తొస్తారు..**
'ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకువస్తారు. 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఒక్క కొడంగల్‌లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగాం. కొడంగల్‌కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్ కు కడుపు మండి.. సీబీసీఐడీ విచారణ వేశారు. కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు. మార్చి 31 వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నాం. కొడంగల్ లో ప్రతి పేదవాడిని ఇంటిని వాడిని చేసే బాధ్యత మీ సోదరుడిగా తీసుకుంటా' అని రేవంత్ హామీ ఇచ్చారు.

**ప్రజలే పాలకులు..**
'రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించాం. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తాం. రేషన్ కార్డు పేదవాడి గుర్తింపు. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. గ్రామ సభలు పెట్టి అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నాం. గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులను చూశారా. ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలనే అధికారులను గ్రామాలకు పంపించాం. ప్రజల దగ్గరకే ఈ రోజు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారు. ప్రజలే రాజులు, పాలకులు. మా ప్రభుత్వంలో ముఖ్యమంత్రైనా, మంత్రైనా ప్రజల దగ్గరకే వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చాం' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ట్రంప్ వద్దంటే డోంట్ వర్రీ



జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లలో బర్త్ రైట్ సిటిజన్ షిప్ కోసం అమెరికా రాజ్యాంగంలో చేసిన 14వ సవరణ రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై ఇప్పటికే న్యాయ స్థానాల్లో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. మరోవైపు సరైన పత్రాలు, తిరుగు ప్రయాణం టిక్కెట్లు లేకుండా అమెరికాలో అడుగు పెడుతున్న వారిని బలవంతంగా వారి స్వదేశాలకు తిప్పి పంపుతున్నారు. అక్రమ వలసల్ని నిరోధించే క్రమంలో అమెరికా నూతన అధ్యక్షుడు ఆంక్షలు విధించడం ఇప్పటికే మొదలైంది. మరోవైపు ట్రంప్ ఉత్తర్వులు అమల్లోకి వచ్చేలోగా పిల్లల్ని కనేయాలనే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.
అమెరికాలో ఆంక్షలు మొదలు కాబోతున్న వేళ ఆ దేశంలో భవిష్యత్తును వెదుక్కుంటూ వెళుతున్న వారు, ఇప్పటికే వెళ్లిన వారు, శాశ్వత నివాసం, పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారిలో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో అసలు అమెరికాలో ఎంత మంది తెలుగు వారు ఉంటారు, వారిలో శాశ్వత నివాస హక్కులు ఉన్నా వారు ఎందరు, పౌరసత్వం ఉన్న వారెంత మంది, తాజా ఉత్తర్వుల ప్రభావానికి గురయ్యే వారు ఎందరు అనే చర్చలు విస్తృతంగా జరుగుతున్నాయి. ట్రంప్ నిర్ణయం ఆందోళనకరమే అయినా కలత చెందాల్సిన అవసరం లేదని ప్రవాస తెలుగు సంఘాలు చెబుతున్నాయి. ట్రంప్ తాజా నిర్ణయంపై పెద్ద ఎత్తున కలకలం రేగినా వాస్తవానికి అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయులు, ప్రవాస తెలుగు ప్రజల కంటే గల్ఫ్ దేశాల్లో ఉన్న వారే అధికంగా ఉంటారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంత మంది తెలుగు ప్రజలు ఉంటారనే దానిపై స్పష్టమైన గణంకాలు లేకపోయినా అన్ని దేశాల్లో కలిపి దాదాపు 2730లక్షల మంది తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా ఉండొచ్చని టీడీపీ ఎన్నారై విభాగానికి చెందిన రాజశేఖర్ వివరించారు. ట్రంప్ తాజా నిర్ణయం అమలు కావడంపై మరింత స్పష్టత రావాల్సి ఉన్నా దానిపై భయాందోళనలు అవసరం లేదని ప్రవాస తెలుగు సంఘాలు చెబుతున్నాయి. రివర్స్ మైగ్రేషన్ అన్ని దేశాల్లో ఉంటున్నదే కాబట్టి స్పష్టమైన అవగాహనతోనే విదేశాలకు వెళ్లడం ఉత్తమం అని ఆయన సూచిస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో అమెరికాలో స్థిరపడిన వారి కంటే ఎక్కువగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వారు అధికంగా ఉంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి ద్వారా ఏటా 30వేల కోట్ల రుపాయలకు పైగా విదేశీ మారక ద్రవ్యం భారత్‌కు లభిస్తోంది. అదే సమయంలో అమెరికా నుంచి వచ్చే భారత్‌కు వచ్చే ఆదాయంతో పోలిస్తే గల్ఫ్ దేశాల నుంచి లభించే ఆదాయమే ఎక్కువ ఉండొచ్చని ప్రవాస తెలుగు సంఘాలు వివరిస్తున్నారు. అమెరికాలో ట్రంప్ ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన నిబంధన గల్ఫ్ దేశాల్లో మొదటి నుంచి ఉన్నదేనని, అక్కడ శాశ్వత పౌరసత్వం లభించే విధానాలు లేవని గుర్తు చేస్తున్నారు. ఉపాధి కోసం వెళ్లడం, చేసినన్ని రోజులు పనిచేసి స్వదేశానికి తిరిగి వచ్చేయడం ద్వారా మాతృభూమికి మేలు జరుగుతుందని గుర్తు చేస్తున్నారు. వారు సంపాదించిన దాంతో ఇక్కడ విదేశీ మారకంతో పాటు స్థానిక అభివృద్ధిలో భాగం అవుతున్నారని గుర్తు చేస్తున్నారు
ప్రస్తుతం అమెరికాలో కాస్త అటుఇటుగా పదిలక్షల మంది తెలుగు ప్రజలు ఉంటే, గల్ఫ్ దేశాల్లో 1214లక్షల మంది పనిచేస్తున్నారు. యూకేలో లక్షన్నర మంది, యూరోప్‌లో 23లక్షల మంది, ఆస్ట్రేలియాన్యూజిలాండ్ దేశాల్లో రెండు లక్షల మంది, దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా, థాయ్‌లాండ్ వంటి దేశాల్లో 23లక్షల మంది ఉండొచ్చనే అంచనా ఉంది. ప్రస్తుతం అమెరికాతో, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా దాదాపు 38దేశాల్లో శాశ్వత పౌరసత్వం మంజూరు చేసే విధానం అమల్లో ఉంది. సింగపూర్‌లో కేవలం పర్మనెంట్ రెసిడెంట్ హోదా మాత్రమే లభిస్తుంది. పౌరసత్వం లభించదు. గల్ఫ్ దేశాల్లో మొదట్నుంచి పౌరసత్వం ఇచ్చే విధానం లేదు.
ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న తెలుగు వారిలో కేవలం రెండున్నర లక్షల్లోపే శాశ్వత పౌరులు ఉంటారు. మిగిలిన వారంతా హెచ్ 1బి వీసాలు, స్టూడెంట్ వీసాలు, టూరిస్ట్ వీసాలు, అక్రమ వలసదారులు ఉంటారు. గత ఐదేళ్లలో సాలీనా ఏటా 50వేల మందికి పైగా ఉన్నత విద్య కోసం తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికాకు వెళ్లారు. వీరంతా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ అక్కడే స్థిరపడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. వర్క్ పర్మిట్‌ల కోసం ప్రయత్నాల్లో ఉన్నవారే లక్షల్లో ఉంటారు. డాలర్ల వేటలో అప్పులు చేసి వెళ్ళిన వారంతా ఎప్పుడేమి జరుగుతుందోననే ఆందోళనలో ఉన్నారు. మరోవైపు హెచ్ 1బి వీసాతో అమెరికా వెళ్లిన వారిలో సైతం 1520ఏళ్లకు పైగా పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని టీడీపీ ఎన్నారై విభాగానికి చెందిన రాజశేఖర్ వివరించారు. ఏదో ఒక రోజు అమెరికా పౌరసత్వం లభిస్తుందనే ఆశతో ఉన్న వారికి తాజా పరిణామాలు ఇబ్బందికరంగానే ఉంటాయని వివరించారు. రకరకాల కారణాలతో అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో అక్కడకు వెళ్లిన వారికి ఎప్పుడు ఏమి జరుగుతుందోననే ఆందోళన అవసరమని మాతృభూమికి తిరిగి వెళ్లడానికి ఎప్పుడూ ఎలాంటి సమస్యలు ఉండవని ప్రవాస తెలుగు సంఘాలు చెబుతున్నాయి. మరోవైపు అమెరికా పౌరసత్వ విధానాలపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. ఆ దేశ చట్టాలను అక్కడకు వెళ్లే వారు గౌరవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడి తాజా నిర్ణయం పూర్తి స్థాయిలో అమలైతే అది ఆంధ్ర ప్రదేశ్‌కు మేలు చేస్తుందనే అభిప్రాయాలు ఉన్నాయి. శాశ్వత వలసలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్వదేశంలో, మాతృభూమిలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణ దశలో ఉంది. పెట్టుబడుల్ని, మేధో వలసలు అనివార్యమైతే అమెరికా నుంచి తిరిగి వచ్చే యువశక్తిని సరైన విధంగా వాడుకోడానికి ప్రణాళికలు అవసరమనే అభిప్రాయాలు ఉన్నాయి. పెట్టుబడుల్ని ఆహ్వానించేలా రాయితీలు, ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటిస్తే అది ఏపీకి ఉపయోగపడొచ్చని వివరిస్తున్నారు. ప్రస్తుతం ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడిపోతున్న వారితో వారి సంపద కూడా ఆ దేశాల్లోనే ఉండిపోతోంది. ఆ డబ్బును పెట్టుబడుల రూపంలో ఆకర్షించగలిగితే రాష్ట్రానికి మేలు జరుగుతుందనే అభిప్రాయం ప్రవాస తెలుగు సంఘాలు చెబుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ప్రవాసాంధ్రుల్లో భరోసా కల్పించి వారిని ఆకర్షించగలిగితే కొంత మేలు జరుగుతుందని భావిస్తున్నారు.

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం

జయభేరి, ఉప్పల్ :

స్వతంత్ర భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ GHMC స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆవిష్కరించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్నీ కులాలు మతాలు జాతీయ భేదాలు లేకుండా చేసుకునే ఏకైక జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం అని కొని ఆడారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు క్రీడల్లో గెలుపొందిన పిల్లలకి బహుమతులు అందజేశారు, అదేవిధంగా పలు ఎన్జీవోలు ప్రభుత్వ పాఠశాల పిల్లలకు స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ కిట్లు, సర్టిఫికెట్లు కార్పొరేటర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి తన వార్డు కార్యాలయంలో, చిలుక నగర్ చౌరస్తా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ, సౌత్ ప్రశాంత్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల, ఇంద్రానగర్, న్యూ రాంనగర్ B'block, న్యూ రాంనగర్ C ' block, కుమ్మరి కుంట, మల్లికార్జున నగర్, చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల, చిల్కానగర్ గుట్ట, బాలాజీ ఎంక్లేవ్, బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద, చిల్కానగర్ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆదర్శనగర్ కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









## ప్రజాస్వామ్యానికి పునాదులు పడ్డ చారిత్రాత్మక దినం

జయభేరి, శాయంపేట :

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యానికి పునాదులు పడ్డ చారిత్రాత్మకమైన దినమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబురాలు చేసుకున్నారు.ఈ వేడుకలలో మాజీ జడ్పీటీసీ చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ రవీందర్, నాయకులు చిందం రవి, రవిపాల్, క్రిష్ణమూర్తి, హైదర్, ప్రకాష్ రెడ్డి, రాజేందర్, రాజు, రఫీ, బాసాని రవి, పత్తి శ్రీను, వీరన్న, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు బహుకరణ



జయభేరి, శాయంపేట :

శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు సామల వీరేశం జ్ఞాపకార్థంగా కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం చైర్మన్ సామల బిక్షపతి పాఠశాలల్లోని విద్యార్థులందరికీ ఆదివారం టై,బెల్టులను అందజేసినారు. అలాగే జెడ్పి హెచ్ఎస్ బాలికల పాఠశాలలో దిడ్డి సాంబయ్య జ్ఞాపకార్థంగా కుమారుడు దిడ్డి రమేష్ పాఠశాల విద్యార్థిని లందరికీ టై,బెల్టులను అందజేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు,శ్రీలత అమ్మ పాఠశాల చైర్పర్సన్ లోకలబోయిన అనురాధ, మామిడి తిరుపతమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాఠశాల దాత బాసని సుబ్రహ్మణ్యం, కుమారస్వామి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



శాయంపేట పోలీసుస్టేషన్ లో జాతీయజెండా ఆవిష్కరణ



## మీ అందరి సహకారం మరువలేనిది

- చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

జయభేరి, ఘట్కేసర్ :

ప్రజా సేవలో అయిదేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన ప్రజలకు అధికారులకు కార్మికులకు మీడియా మిత్రులకు, వివిధ పార్టీల నాయకులకు యువజన సంఘాల నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఆదివారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవలో అయిదేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన ప్రజలకు అధికారులకు కార్మికులకు మీడియా మిత్రులకు, వివిధ పార్టీల నాయకులకు యువజన సంఘాల నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లలో దాదాపు 63 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామని అందులో భాగంగా బస్తీదావకానాలు డ్వాక్రా భవనాలు మహిళా భవనాలు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ బీటీ రోడ్లు సిసి రోడ్లు భూగర్భ డ్రైనేజీ, పార్కులు, మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామని ముఖ్యంగా సానిటేషన్ లో ప్రత్యేక శ్రద్ధ వహించామని గ్రీనరీలో రాష్ట్రస్థాయి మొదటి బహుమతి వచ్చిందని తెలిపారు. అలాగే పోచారం మున్సిపాలిటీలో మూడు 20 లక్షల వాటర్ ట్యాంకులు వచ్చాయని తెలిపారు. ప్రత్యేకంగా మీడియా మిత్రుల సహకారం మరువలేనిదని తెలిపారు.

## రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం

- 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడలో రక్తదాన శిబిరం
- రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువత, మున్సిపల్ సిబ్బంది
- ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జయభేరి, మేడిపల్లి :


రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం.. అనే నినాదంతో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది. గతంలో రక్తదానం చేయాలంటేనే భయపడే యువత, నేడు రక్తదానం చేసేందుకు విశేషంగా ముందుకు వస్తున్నారు. ప్రమాదాల్లో గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళుతున్న ఎంతోమందికి తాము చేసే రక్తదానం వల్ల ప్రాణాపాయం నుండి బయటపడుతున్నారనే ఆనందం మిగులుతుంది. ఈ నేపథ్యంలోనే పలు కాలనీలలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాలకు యువత ముందుకు రావడం విశేషం. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగరపాలక కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఉస్మానియా ఆసుపత్రి రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరాన్ని మేయర్ అమర్ సింగ్, కమిషనర్ త్రిలేశ్వరరావు ప్రారంభించారు. ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ రక్తదాన శిబిరంలో



పలువురు పాల్గొని తమ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు శేరి కరుణాకర్ రెడ్డి తన రక్తాన్ని దానం చేయడం పట్ల పలువురు పాత్రికేయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అమర్ సింగ్, కమీషనర్ త్రిలేశ్వరరావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, డి సాయినాథ్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సాయి సుధా, డాక్టర్ కీర్తిక పాండియన్, డాక్టర్ నజ్మా, కౌన్సిలర్స్ ప్రమీల, శ్రీలత, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్స్ లక్ష్మీనారాయణ్, శ్రీనివాస్, సిబ్బంది భాస్కర్, రాజు, మహేందర్, బాల్ దాస్, ముఖేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## కాలనీలలో మౌలిక సదుపాయాలకు కృషి



జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ సాయి నగర్ ఫేస్ టు లో దాతల సహకారంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఆదివారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ సాయి నగర్ ఫేస్ 2లో దాదాపు అంచనా వ్యయం మూడు లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాత నారాయణని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. దాతలు కొత్తగా ఏర్పడిన కాలనీలలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, అకిటి బాల్రెడ్డి, కే యం రెడ్డి, జితేందర్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

జయభేరి, మేడిపల్లి :

76వ గణతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి డివిజన్లోని విహరిక, శ్రీసాయి నగర్ కమ్యూనిటీ హాల్, సాయి నగర్ కామన్, సాయి హిల్స్, క్రాంతి కాలనీ, శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలలో, కార్లు అకాడమీ, ఇంద్రప్రస్తా ఎంక్లేవ్, 25వ డివిజన్ పార్టీ ఆఫీస్ నందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. క్రాంతి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద అశోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా వందన వేడుకలో మేడిపల్లి SI నర్సింగ్ రావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మేడిపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో మేయర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ గారితో పాటు 25వ డివిజన్ కాలనీ అధ్యక్షకార్యదర్శులు, పెద్దలు, మహిళలు, యువకులు కాలనీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో ఐఐసిటి కమ్యూనిటీ హాల్, ఫిష్ బిల్డింగ్ చౌరస్తా, NIN కాలనీ, భీమ్ రెడ్డి నగర్, వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ కాలనీలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జయభేరి, ఉప్పల్ :

జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మీ మాధవి, ఉప్పల్ ఎస్సై చిరంజీవి, శివకుమార్, రఘు, ఉప్పల్ జర్నలిస్టు మిత్రులు.

కాప్రా ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు కుషాయిగూడ ఇన్స్పెక్టర్ జి. అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సైలు నిర్మల వెంకన్న, సాయిలు, TUWJU IJU రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆదిమూలం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వి.సురేష్, సీనియర్ జర్నలిస్టులు కేసి మోహన్, కే.సహదేవ చారి, సీర శ్రీనివాస్, గడ్డమీది బాలరాజు, లక్కిడి బాల్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జయభేరి, కాప్రా :



# ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుంది

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు పథకాల ప్రారంభం
- మండలానికి ఒక గ్రామంలో పథకాలు ప్రారంభం

**జయభేరి, పరకాల, జనవరి 26:**



ప్రజలే పాలకులు ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం దామెర మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని అర్హులకు సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. అంతకుముందు ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నూతన పథకాలలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ఆదివారం దామెర గ్రామ ప్రజల మధ్య పండుగ వాతావరణంలో ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. జనవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు ఏర్పాటు చేసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామ సభలో చర్చించుకోవడం జరిగిందన్నారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి సైతం లబ్ధిని చేకూర్చడానికి పై నాలుగు పథకాల ద్వారా లబ్ధి అందేలా నిరంతర మహా ప్రక్రియ అని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామ పంచాయతీలో నేడు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా వ్యవసాయం చేసే రైతుకు వ్యవసాయ యోగ్యమైన భూమికి పెట్టుబడి సాయంగా 762 మంది రైతులకు రైతు భరోసా అందజేస్తున్నామన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమిలేని వ్యవసాయ కూలీలకు 6వేల చొప్పున రెండు విడుదల సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు వివిధ మార్గాల ద్వారా సేకరించిన రేషన్ కార్డు లేని లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయి పరిశీలన చేసి రేషన్ కార్డులు అందజేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ద్వారా దారిద్ర రేఖకు దిగువ ఉండి ఇంట్లో లేని పేద కుటుంబాలకు, ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసీ ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.



## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాబండి రజనీ కుమార్

- అరెస్టులు మాకు కొత్త కాదు, అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**జయభేరి, హన్మకొండ, జనవరి 26:**

ఆదివారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ హసనపర్తి, పెంబర్తి పర్యటన లో భాగంగా బిఆర్ఎస్ నేతలు 66 వ డివిజన్ బిఅర్ఎస్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, హసంపర్తి మండల బిఅర్ఎస్ అధ్యక్షులు బండి రజినీకుమార్, టీఅర్ఎస్వి నాయకులు జట్టి రాజేందర్, మండల్ యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి, బిఅర్ఎస్ పెంబర్తి గ్రామ అధ్యక్షులు కొయ్యడ గోపికృష్ణ, బిఅర్ఎస్ మాజీ పెంబర్తి గ్రామ అధ్యక్షులు ఇల్లందుల గణేష్, మండల్ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు సౌరం నాగరాజు, నలిగేటి సాంబయ్య లను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.

## కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**జయభేరి, పరకాల, జనవరి 26:**

పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవీకాలం శనివారంతో ముగియగా ఆదివారం రోజున హనుమకొండలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను, కో అప్షన్ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మీపై నమ్మకంతో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా, పారదర్శకంగా ఐదేళ్లు సేవలందించిన కౌన్సిలర్లను అభినందించారు. పదవి ఉన్న లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. పరకాల పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, మోసాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని, మరోసారి పరకాల మున్సిపాల్టీపై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమాలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఆర్డిఓ రాజ్ కుమార్ రెడ్డి నీ మెమెంటు శాలువాతో సత్కారం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో 76 గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కుశవరెడ్డి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి నీ వారి సేవలను గుర్తించి ఎమ్మెల్యే బాలు నాయక్ ఆర్డిఓ రమణారెడ్డి మెమెంటు శాలువాలతో సన్మానం చేసినారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## చోల్లేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని గాంధీ బజార్ లో చోల్లేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. చోల్లేటి ఫౌండేషన్ చైర్మన్ చోల్లేటి భాస్కరాచారి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం తెచ్చినటువంటి అమరవీరులను స్మరించుకున్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినప్పటికీ నిజమైన స్వాతంత్రం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చోల్లేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంతమందికి సన్మానం చేశారు. సన్మానం చేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ గాజుల మురళి, లావుడి భాష నాయక్, సిరందాసు వెంకటేశ్వర్లు, సముద్రాల వేణు, జగన్ చారి లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శాలువాతో సన్మానం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి మణికంఠ చారి, నేతల వెంకటేష్ యాదవ్, గౌరోజు బ్రహ్మచారి, మాకం చంద్రమౌళి (CM) తదితరులు పాల్గొన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవం

**జయభేరి, ఘట్కేసర్ :**



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తూంటారు. జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటిస్తారు. దేశరాజధాని న్యూఢిల్లీలో జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్ లో దేశంలోని ఎన్నెన్నో రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబింబించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయిస్తారు. 2015 గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అమెరికా అధ్యక్షుడు పాల్గొనడం తొలిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, BRS అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, నాయకులు, డాక్టర్ లు, పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, కార్మికులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.





## శక్తి స్థలంలో జాతీయ జెండా ఆవిష్కరణ

- బిజేపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వాహన

**జయభేరి, పరకాల, జనవరి 26:**

ఆదివారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల శక్తి స్థలం (కచం రాజ వీరయ్య సెంటర్) వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ జాతీయ పథకావిష్కరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూర్ మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల కౌన్సిలర్ రాజ్ పురోహిత్ జయంతి లాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్‌కుమార్, మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, నాయకులు కుక్కల విజయ్ కుమార్, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్ రావు, మార్తా బిక్షపతి, మిడిదొడ్డి నరేష్, వేనిశెట్టి శారద, మారేడుగొండ భాస్కర చారి, దంచనాల సత్యనారాయణ, చందుపట్ల చిన్న జంగారెడ్డి, ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్, ఆర్పీ సంగీత, కక్కు రాజు, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, కృపేందర్ రెడ్డి, తాడిచెట్టి రజనీకాంత్, ముత్యాల దేవేందర్, తడక పూర్ణచందర్, దామర సతీష్, సంగా నరేష్, వేముల అశోక్ బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

భారత 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం నాడు మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్మ్కారి ఎల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగామని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాజిక న్యాయం జరుగుతుందని రాజ్యంగా ఫలాలు అన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు.




**ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి బహుమతుల ప్రదానోత్సవంలో మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి**




ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు నిర్వహించిన ఆటల పోటిలలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నిత్యం వార్తా సేకరణలో ఉండే జర్నలిస్టులకు ఇలాంటి ఆటల పోటీలు మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కల్మ్కారి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రాములు యాదవ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నాయకుడు కొలన్

**జయభేరి, మేడ్చల్ /నిజామ్ పేట్ :**



76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ నుండి మొదలుకొని త్రివర్ణ పతాకం ఎగరవేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ విగ్రహం వద్ద పదకొండవ డివిజన్ మెయిన్ రోడ్ ఆలివ్ స్వీట్ షాప్ వద్ద, కొలన్ తులసి రెడ్డి కాలనీ పార్కు, 12 డివిజన్ వాటర్ ట్యాంక్, 14 డివిజన్ బాలాజీ నగర్ వినాయక మండపం, 13 డివిజన్ పోచమ్మ టెంపుల్ వద్ద అంబేద్కర్ విగ్రహం, ఇరువది తొమ్మిది డివిజన్ బండారి లేఔట్ ఆటో స్టాండ్, 30 డివిజన్ జర్నలిస్ట్ కాలని, 191 డివిజన్ ఎన్.టి.ఆర్ కాలనీ, 31, 32, 33 డివిజన్ మదర్ తెరిసా, ఆటో స్టాండ్, ఇందిరమ్మ కాలనీలో త్రివర్ణ పతాకం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ మాట్లాడుతూ.. మన దేశానికి మంచి రోజు అని రాజ్యాంగం అమలైనరోజు కావున ఈ స్వేచ్ఛ జీవితాన్ని మనకు అందజేసిన ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య సమరయోధుల వలన పొందుకున్న ఈ స్వేచ్ఛ వారిని మనము స్మరిస్తున్నాము. ఈ ఘణ తంత్ర దినోత్సవ సందర్భముగా ప్రజలందరు ఆరోగ్యముగా ఆనందముగా అభివృద్ధి పొందుకోవాలని కోరుకుంటూ, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యూత్ ప్రెసిడెంట్లు, ఎన్ ఏస్ యూఐ కార్యకర్తలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని భారీ మువ్వన్నెల పతాకాన్ని పట్టుకొని ర్యాలీ చేయడం పిల్లల సంతోషము ఎంతో అనందాన్ని కలుగజేస్తుంది. చిన్నపిల్లలు మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన యోధులలో కొందరి వేషధారణ వేసుకుని, ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు.

## గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్రం హెచ్చరిక




**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 26:**

గూగుల్ క్రోమ్ ఇంజిన్ వాడుతున్న మాక్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. గూగుల్ క్రోమ్‌లో రెండు తీవ్ర స్థాయి లోపాలు ఉన్నాయని, అవి హ్యాకర్లకు అవకాశంగా మారే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ) ఆదివారం పేర్కొంది. పీసీలు, ల్యాప్‌టాప్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ యూజర్లతోపాటు మాక్ యూజర్లు కూడా అప్రమత్తంగా ఉండాలని సీఈఆర్‌టీ సూచించింది.
స్మార్ట్ ఫోన్ యూజర్లకు దాంతో పెద్దగా నష్టం ఉండకపోవచ్చని తెలిపింది. గూగుల్ క్రోమ్‌లోని లోపాలతో ఆయా కంప్యూటర్లు హ్యాకర్ల బారినపడే ప్రమాదం ఉంటుందని, దాంతో సమాచారాన్ని తస్కరించే అవకాశాలుంటాయని హెచ్చరించింది. హ్యాకర్ల నుంచి తప్పించుకునేందుకు యూజర్లు తప్పనిసరిగా గూగుల్ క్రోమ్‌ని అప్‌డేట్ చేయాలని సూచించింది.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జయభేరి, చింతపల్లి :**



చింతపల్లి మండల వ్యాప్తంగా 34 గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. చింతపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ . రమాకాంత్ శర్మ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో.సుజాత, పోలీస్ స్టేషన్లో ఎస్సై. బి. యాదయ్య, రైతు వేదికలలో వ్యవసాయ అధికారులు, చింతపల్లి ప్రభుత్వ దావకానాలో డాక్టర్ . ఇక్బాల్ , మాల్ వెంకటేశ్వర్ నగర్ ప్రభుత్వ దావకానాలో .డాక్టర్. వంశీ, మాల్ , వెంకటేశ్వర నగర్ వ్యవసాయ మార్కెట్లో సెక్రెటరీ.వేణు కుమార్, చింతపల్లి గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డాక్టర్ అలుక. జైహింద్ రెడ్డి జూనియర్ కళాశాల, ,ఐసిడిఎస్ కార్యాలయం, ప్రభుత్వ హాస్టల్లో, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, చింతపల్లి మండలంలోని 34 గ్రామపంచాయతీల ఆవరణలో పంచాయతీ సెక్రటరీలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, మాల్ వి టి నగర్ ,ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్, డైరెక్టర్. కాజ నవాజ్, ప్రిన్సిపాల్. వీరేశం, శాంతిని కేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బి. శ్రీనివాస్ , ,సెంటు మైకేల్ స్కూల్, చింతపల్లి నాగార్జున స్కూల్ , మాతృశ్రీ పాఠశాల ,కురుమేడు సెంటు మేరీ, నవోదయ పాఠశాల ,మాల్ భారతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ,వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ లో జెండావిష్కరణ చేశారు. గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల. ముత్తు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. గోడకండ్ల ,చాకలిశేరీపెల్లి , తక్కలపల్లి ,రోడిగడ్డ తండా, మాల్ వెంకటేశ్వర్ నగర్ గ్రామంలో జెండా పండుగను వైభవంగా నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ లో వర్తక సంఘం ఆధ్వర్యంలో, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో, ఎల్ఐసి ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ .శివకృష్ణ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. ఎల్ఐసి ఆఫీసులో మంచి ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను ఘనంగా సన్మానించి, మెడల్స్ అందజేశారు. గోడకొండ్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాల్, గోడకొండ్ల, పద్మశాలి సంఘం,పద్మావతి హాస్పిటల్ , ఆపిల్ హాస్పిటల్ , లైఫ్ స్టార్ హాస్పిటల్ , లౌక్యశ్రీ హాస్పిటల్ డాక్టర్. లౌక్య రాజేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వృద్ధులకు స్వీట్లు, పండ్లు ,బ్రెడ్డు పంపిణీ చేశారు . వివిధ గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ,అధికారులు ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ పలువురుని ఆకట్టుకున్నాయి. గోడకొండ్ల వెంకటేశ్వర్ నగర్, జడ్.పి.హెచ్.ఎస్ . ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు ,వివిధ పార్టీల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గోడకొండ్ల యువసేన యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చైర్మన్ మల్లోజు జగన్ జెండావిష్కరణ చేశారు.



## 200 మీటర్ల త్రివర్ణ పతాకం భారీ ర్యాలీ

**జయభేరి, నల్గొండ జిల్లా :**

చింతపల్లి మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాగార్జున స్కూల్ విద్యార్థులు 200 మీటర్ల త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు నాగార్జునసాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించినారు విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక ప్రజలు స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులి రాజు, ముత్యాలు, నిరంజన్, ధనుష్, హర్ష, జయ, రజియా, విజయ, మమత, అకిత, పావని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- లయన్స్ సభ్యులకు ఆటల పోటీలు
- గెలుపొందిన విజేతలకు బహుమతులు
- ఆటపాటలతో సరదాగా గడిపిన సభ్యులు
- జాతీయ జెండా ఎగరవేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ పతాకాన్ని అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో రచించబడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా కీర్తింప పడుతుందని కొనాయడుతూ, 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. లయన్స్ మిత్రులకు సరదాగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ప్రథమ దితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, ఎంజెఎఫ్ గాజుల రాజేష్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు ,శిరం దాసు కృష్ణయ్య, నీలబుచ్చయ్య, కుంచకూరి లక్ష్మణ్, తిప్పర్తి రుక్మారెడ్డి, లకుమారపు మల్లయ్య, కర్నాటి పురుషోత్తం, కర్నాటి గోవర్ధన్, బెజవాడ నరేందర్, అవునూరి వెంకటేశ్వరరావు, దినేష్, సముద్రాల ఆనంద్, నీల రవికుమార్, శివకుమార్, బాలరాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అబ్జల్ ఖాన్

**జయభేరి, జనవరి 26:**



శామీర్ పేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ తన నివాసంలో నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మహేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్, మహేందర్ యాదవ్ లు మాట్లాడుతు భారత స్వాతంత్ర్యం అనంతం, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును వాడవాడల ఒక పండుగ వాతావరణంల మాదిరిగా జరుపుకోవటం సంతోషకరమన్నారు. ఎందరో త్యాగమూర్తుల బలిదానం కారణంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, అయితే రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాతే అందరికి సమన్యాయం దక్కిందన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎం ఆంజనేయులు, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, దేశం శ్రీకాంత్ గౌడ్, ఎమ్ శ్రీనివాస్, పసుపుల నర్సింహా, సోగాడ బాల్ రాజ్, ప్రభాకర్, యాదగిరి, రవీందర్ రెడ్డి, చౌదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

స్థానిక విష్ణు కాంప్లెక్స్ ఆవరణలో అధ్యక్షులు నీల సుమన్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముసిని సత్యం సముద్రాల శ్రీనివాసులు, విడియాల రవి కుమార్, గౌరవ సలహాదారులు. ముసిని అంజిబాబు, జల్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి. గుర్రం రామకృష్ణ, కోశాధికారి గోస్ల వెంకట్, ఉపాధ్యక్షులు వినోద్ మహేష్ కిషన్, షాపు ఓనర్లు. టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశ రక్షణలో భాగస్వాములు కావాలి

- అంబేద్కర్ త్యాగం తోనే నేడు మనం అనుభవిస్తున్న రాజ్యంగ ఫలాలు
- రాజ్యాంగ హక్కులతో పాటు బాధ్యతలను యువత తీసుకోవాలి
- గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. సంఘాల విక్టరీ బాబు

**జయభేరి, హన్మకొండ, జనవరి 26:**




గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందని సంగాల విక్టరీ బాబు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 55వ డివిజన్ భీమారం సెంటర్ లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజ్యాంగ ఫలాలను అనుభవించటం తోపాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలని దేశ రక్షణ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్ల అత్యంత పెద్దది, భారత దేశాన్ని సర్వసత్తాక లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, స్వతంత్ర, సాంఘిక, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, సమానత్వాన్ని, చేకూర్చడానికి జాతీయా సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతుత్వాన్ని పెంపొందించుటకు వీలుగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని యువతకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలే స్వయం పాలకులై తమ ప్రభుత్వాలను నిర్దేశించుకునే సర్వసత్తాక సార్వభౌమాధికారం భారత దేశ ప్రధాన లక్షణమని అన్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న సాంప్రదాయాలు, విలక్షణమైన సామాజిక భిన్నత్వంతో కూడిన ఏకత్వాన్ని ప్రదర్శించడమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశం యొక్క గొప్పతనమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత పౌరుల విశ్వమానవతత్వానికి, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రాపంచిక దృక్పథానికి ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. పలు రకాల వేష భాషలు, ప్రాంతాలు, నైసర్గిక స్వరూపాలతో కూడిన భారత దేశం రాష్ట్రాల సమాఖ్యగా ఏకత్వాన్ని ధృఢంగా కొనసాగించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.

## 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, కోశాధికారి ఇడుకుల పుల్లయ్య, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మి, కార్యదర్శి శీల చంద్రకళ, బెల్దే మాధవి రవీందర్, లకుమారపు మల్లయ్య సుకన్య, అర్థం రమేష్, నీల సంజీవ్ కుమార్, ఆలయం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు, కర్నాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నీకు కావాలంటే అడుగు..

- మాగురించి ఎందుకు?.. ఎమ్మెల్యే నాగరాజుపై మంత్రి సురేఖ ఆగ్రహం



**జయభేరి, హనుమకొండ, జనవరి 26 :**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం పెంబర్తిలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రజాపాలన సభ జనాలు రాకపోవడంతో ఆలస్యమైంది. మంత్రితోపాటు అధికారులు జనాల రాక కోసం దాదాపు గంట పాటు ఎదురు చూడాల్సి వచ్చింది. కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. సమయానికి ప్రజలు లేకపోవడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, కలెక్టర్ ప్రావీణ్య పెంబర్తి పంచాయతీలో, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య సమీపంలో ఉన్న ఓ కాంగ్రెస్ నాయకుడి ఇంటి వద్ద వేచి చూశారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజల రాక కోసం సభా స్థలం వద్ద ఉన్నారు. 'త్వరగా తోలుకురండి.. లేటవుతున్నది' అంటూ కాంగ్రెస్ శ్రేణులను పురమాయించారు. కార్యక్రమం నడుస్తున్న క్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో దళితులు, నిరుపేదలు ఎక్కువ మంది ఉన్నారని, వారికి ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు సరిపోవని, అదే పశ్చిమ నియోజకవర్గం, తూర్పు నియోజకవర్గంలో సరిపోతాయని అనడంతో వెంటనే అక్కడే ఉన్న మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'నీకు కావాలంటే నువ్వు అడుగు.. అంతేగాని మా గురించి ఎందుకు మాట్లాడుతున్నవ్' అంటూ సీరియస్ అయ్యారు. 56వ డివిజన్‌లోని పూరుగుట్టకు చెందిన కొందరు మహిళలు తాము మంత్రితో మాట్లాడి తమ సమస్యను చెప్తామని ఎంత బతిమిలాడినా పోలీసులు వినకుండా అడ్డుకున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**జయభేరి, పరకాల, జనవరి 26:**



పరకాల పట్టణ కేంద్రంలోని అమరదామం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యతో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది భారత రాజ్యాంగమని అన్నారు. ఈరోజు ఏ దేశం వెళ్లిన భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే దాని కారణం భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం అని అన్నారు. గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం, ప్రజాపాలన రెండు కోరుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ల నాయకత్వంలో ప్రజాపాలన చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలకులు కుటుంబ పాలన చేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలు కూడా బాధ్యత ఉంటుందని, ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావలని, కానీ ఈ రోజుల్లో ప్రతి పక్ష పార్టీలు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు.




## మజీద్ పూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్




**జయభేరి, జనవరి 26:**

శామీర్ పేట మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మజీద్ పూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగరి ఉదయ్ కుమార్, బిర్కురి వెంకటేష్, మామిళ్ళ అశోక్, యువ మోర్చ అధ్యక్షులు శరత్ యాదవ్ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రగ్యా జైస్వాల్ ఎందుకు తప్పుకుంది..?

అఖండ 2లోకి కొత్త హీరోయిన్ వచ్చింది.. ఆల్రెడీ ఉన్న హీరోయిన్ వెళ్లిపోయింది. దాంతో నందమూరి అభిమానుల్లోనే కాదు బయట కామన్ ఆడియన్స్‌లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. బాలయ్య హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న అఖండ 2 షూటింగ్ RFCలో వేగంగా జరుగుతుంది. అక్కడే కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు బోయపాటి. ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది. సినిమాలో ఈమె 17 ఏళ్ళ అమ్మాయికి తల్లిగా నటించాల్సి ఉంది.. ఇలా చేస్తే తన ఇమేజ్ మారిపోతుందనే భయంతోనే ఈమె తప్పుకుందని తెలుస్తుంది. అఖండలో ఉన్న చిన్నపాప పెరిగి పెద్దైన తర్వాత ఆమెకు ఓ సమస్య వస్తే.. అప్పుడు మాటిచ్చి వెళ్లిపోయిన అఖండ మళ్లీ వెనక్కి వచ్చి ఆ సమస్యను ఎలా తీరుస్తాడు అనే కథతోనే అఖండ 2 వస్తుంది. అంత పెద్ద అమ్మాయికి అమ్మగా చేస్తే కెరీర్‌లో ఇబ్బందులు వస్తాయనే ప్రగ్యా ఈ సినిమా నుంచి తప్పుకుందని వార్తలొస్తున్నాయి. మరి ఆ 17 ఏళ్ళ అమ్మాయి తల్లిగా సంయుక్త మీనన్ ఎలా సెట్ అవుతుందో చూడాలిక.





## ఇమేజ్‌ను మార్చే సినిమా..

ప్రస్తుతం హరిహరవీరమల్లు, రాజా సాబ్ వంటి భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది బెంగళూరు సుందరి నిధి అగర్వాల్. గతకొంతకాలంగా నాయికగా రేసులో వెనకబడ్డానని, ఈ రెండు సినిమాలు తన కెరీర్‌ను పూర్తిగా మార్చేస్తాయని నమ్మకం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. 'రాజాసాబ్' చిత్రంలో తన పాత్ర ఎవరూ ఊహించని విధంగా ఉంటుందని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రలే ఎక్కువగా చేయడంతో..అదే తరహా క్యారెక్టర్స్‌ను ప్రేక్షకులు ఆశిస్తారు. అయితే 'రాజాసాబ్' చిత్రంతో ప్రేక్షకులు ఆ అభిప్రాయాన్ని మార్చుకుంటారు. ఈ సినిమాలో నా పాత్ర గ్లామర్ పాత్రలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నా ఇమేజ్‌ను మార్చే చిత్రమిది. అయితే పాత్ర గురించి ఎలాంటి వివరాలను ఇప్పుడే వెల్లడించడం ఇష్టం లేదు' అని చెప్పింది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజా సాబ్' చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# జననాయకుడిగా దళపతి..

## అభిమానులతో సెల్ఫీ తీసుకున్న విజయ్

తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ నటిస్తున్న చివరి చిత్రం మీద అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. దళపతి 69 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'జన నాయగన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా టైటిల్ ప్రకటనతో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో విజయ్ అభిమాన సమూహంతో సెల్ఫీ తీసుకుంటూ చిరునవ్వుతో కనిపిస్తున్నారు. రాజకీయ రంగప్రవేశం నేపథ్యంలో కెరీర్‌లో తనకు ఇదే చివరి చిత్రమని విజయ్ గతంలోనే ప్రకటించారు. దళపతి విజయ్ రాజకీయ సిద్ధాంతాలు, కార్యచరణను ఆవిష్కరించే కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని సమాచారం. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com